క్లుప్తంగా

దివ్యాంగుడికి చేయూత

నెక్కొండ: మండలంలోని అలంకానిపేటకు చెందిన నిరుపేద, దివ్యాంగుడు భూక్య మోహన్‌కు విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీ, టిఫిన్ సెంటర్‌ను ఏర్పాటుకు చేయూతనిచ్చామని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్లా మహేందర్ అన్నారు. బుధవారం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ దగ్గర ఏర్పాటు చేసిన టీ, టిఫిన్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామానికి చెందిన మోహన్ ఆర్థికస్తోమత లేకపోవడంతో జీవనోపాధి కోసం రూ. 20 వేల విలువైన సామగ్రిని అందించామని అన్నారు. సంస్థ ద్వారా మరింత తోడ్పాటు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి, ఎంపీటీసీ కర్పూరపు శ్రీనివాస్, ఫౌండేషన్ కార్యదర్శి కలకోట్ల నరేందర్, సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలి

ఖానాపురం: గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుకోవడంలో దాతల సహకారం కూడా అవసరమైనదేనని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని ధర్మరావుపేటకు చెందిన భగత్ యువజన సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ఫ్రీజర్ బాక్సును బుధవారం జీపీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమవంతుగా సహకారాన్ని అందిస్తూ అభివృద్ధికి దోహదపడాలన్నారు. కార్యక్రమంలో వెన్ను పూర్ణచందర్, యూత్ అధ్యక్షుడు తండా రమేష్, కార్యదర్శి కర్ర రమేష్, కత్తాల వెంకటేశ్వర్‌రావు, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

గొడవలు పెట్టుకోవద్దు



దుగ్గొండి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు గొడవలు పెట్టుకుని కేసుల పాలై భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసుకోవద్దని సీఐ పూల్యాల కిషన్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎన్నికల నియమావళి అమలుపై బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఐదేళ్లకోసారి వస్తూనే ఉంటాయి. వాటి కోసం గ్రామాల్లో బంధాలు దూరం చేసుకోవద్దన్నారు. సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడితే కేసులు పెడతామన్నారు. ఎస్సై జక్కుల పరమేష్, ఏఎస్సై విజయ్‌కుమార్, బీ ఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, వామపక్ష పార్టీల నాయకులు, సోషల్ మీడియా బాధ్యులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

దుగ్గొండి: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారికి వేతనాలు చెల్లించాలని ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఈమేరకు ఆయన స్పందిస్తూ వారం రోజుల్లో వేతనాలు అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, మాలమహానాడు జిల్లా కార్యదర్శి కోతి విష్ణు, డోలె రాజు ఉన్నారు.

రూ. లక్షతో అలంకరణ

చెన్నారావుపేట : దేవీనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీ సిద్ధేశ్వరాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారు 4వ రోజు మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విగ్రహదాత కంకాల మల్లయ్య, మాధవిలు బుధవారం రూ.లక్షతో అమ్మవారిని అలంకరించి మొక్కులు చెల్లించుకున్నారు. బీఎం శాస్త్రీ, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రీలు ప్రత్యేక అర్చనలు చేశారు.

ఘనంగా దేవీనవరాత్రి ఉత్సవాలు

ఖానాపురం : మండల వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మండలంలోని అశోక్‌నగర్, బుధరావుపేట, రంగాపురంతో పాటు పలు గ్రామాల్లో దేవీనవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభించారు. మండలంలోని బుధరావుపేటలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజారి వేణు వేద మంత్రోచ్చరణల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పగడాల రాంనర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నెక్కొండ: మండలంలోని బొల్లికొండ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ తెలిపారు. బుధవారం గ్రామ సర్పంచ్ బానోతు శ్రీధర్ నాయక్ అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధ్యక్షుడిగా బానోతు చంద్రునాయక్, ఉపాధ్యక్షుడిగా డప్పు వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా మాలోతు వెంకన్ననాయక్, సహాయ కార్యదర్శిగా బానోతు నెహ్రూనాయక్, కోశాధికారిగా కాసోజు భీష్మాచార్యులు ఎన్నికైనట్లు పేర్కొన్నారు. గ్రామంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి అత్యంత మెజార్టీ ఇచ్చేలా నూతన కమిటీ కృషి చేయాలని ఆయన కోరారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



నల్లబెల్లి : మహిళలతో కలిసి బతుకమ్మలతో బయలుదేరిన జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది



నర్సంపేట: బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు..

నర్సంపేట: తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బతుకమ్మ అని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. పట్టణంలోని బతుకమ్మ సంబురాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సంజీవని ఆశ్రమం నిర్వాహకులు డాక్టర్ మోహన్‌రావు వినోద ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మునిసిపల్ చైర్‌పర్సన్ రజనికిషన్ పాల్గొని బతుకమ్మ ఆడారు. కౌన్సిలర్లు, మహిళా సంఘాల నాయకురాళ్లు, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ వసుధ పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : మండలంలోని లక్నెపల్లి శివారు బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా విద్యార్థినులు, అధ్యాపకురాలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నారాయణ, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఎస్.పణీంద్ర, ప్రిన్సిపాల్స్ శ్యాంసుందర్, ఎల్.సంపత్, జ్యోతి, భానురేఖ, పాల్గొన్నారు.

నల్లబెల్లి: మండలంలోని నాక్కపేటలో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అందగా అలంకరించారు. మహిళలతో కలిసి జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ ఊడుగుల సునిత, వైస్ ఎంపీపీ గందె శ్రీలతలు బతుకమ్మలతో పోచమ్మతల్లి దేవాలయం వద్దకు చేరుకుని బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు వేశారు.బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, మాజీ ఎంపీపీలు బానోత్ సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్‌లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సంగెం: ప్రభుత్వ కళాశాలలో ఫ్రెషర్స్ డే, బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ బాగా చదువుకుని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుని తల్లిదండ్రులు, కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

నెక్కొండ: తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మార్త లావణ్య అన్నారు. బుధవారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బ తుకమ్మ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నెక్కొండ-1 ఎంపీటీసీ ఈదునూరి కరిష్మా, ఏపీఎం శ్రీనివాస్, సీఏలు అరుణ, వెంకటరమణ, శ్రీలేఖ, సతీష్, మహిళలు, పాల్గొన్నారు.



నెక్కొండ: అంబేడ్కర్ సెంటర్‌లో..



నర్సంపేట రూరల్ : కోలాటాలతో మహిళలు



సంగెం : బతుకమ్మలతో విద్యార్థులు, అధ్యాపకురాళ్లు

యువత అప్రమత్తంగా ఉండాలి



నర్సంపేట : పార్టీ కండువా కప్పిన నేతలతో దొంతి

నర్సంపేట: ఎన్నికలు సమీపిస్తున్న వేళ యువతకు వ్యక్తిగత ప్రయోజనాలు సమకూర్చే విధంగా బీఆర్ఎస్ ఆశలు పెట్టి ప్రలోభాలకు గురి చేస్తున్నందున యువత అప్రమత్తంగా ఉండాలని నర్సంపేట మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. పట్టణంలోని 12వ డివిజన్‌లో బుధవారం మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మీర్జామసూద్‌బేగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అరు గ్యారంటీ పథకాలను గడప గడపకు తీసుకెళ్లే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో పింఛన్ ఇచ్చింది రూ.200 అయినా రేషన్‌లో రూ.185కే తొమ్మిది సరుకులు ఇచ్చి నెల రోజులు కాపాడింది కాంగ్రెస్సే అన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సాంబయ్య, అయూబ్‌ఖాన్, రవి, ఉపాధ్యక్షుడు సారంగంగౌడ్, రమేష్, మహిళా అధ్యక్షురాలు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నర్సంపేట: మండలంలోని దాసరిపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కురుమ సంఘం అధ్యక్షుడు కోరె మల్లేషం, సంఘం కమిటీ సభ్యులు 10 కుటుంబాలు, మహేశ్వరం గ్రామం నుంచి వివిధ పార్టీల నుంచి పలువురు, పట్టణంలోని 16వ వార్డుకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు హన్మకొండ ఆనంద్ బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. దొంతి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, గుంటి వీరప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : కేసీఆర్‌ని గద్దె దించాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్ అన్నారు. మండలంలోని గొల్లభామ తండాలో బుధవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, చేతి గుర్తుకు ఓటేసి దొంతి మాధవరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బాలునాయక్, స్వామి, బాలు, కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



రాయపర్తి: మండలంలోని మైలారం, కొండూరు, కొత్తూరు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి గులాంబీ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. చేరిన వారిలో ఉల్లెంగుల వెంకన్న, బుర్ర యాదగిరి, జలగం కొమురుమల్లు, ఉల్లెంగుల ఎల్లయ్య, గాడిపెల్లి యాకయ్య, వలబోజు రామ్మోహనాచారి, కత్తి రజీర్, చిమ్మ సంతోష్, చిమ్మ ఐలయ్య, సాన అశోక్, రంజిత్, తదితరులు ఉన్నారు. కార్యక్రమాల్లో గ్రామపార్టీల నాయకులు పాల్గొన్నారు.

డీఎస్‌పీని గెలిపించాలి

వర్ధన్నపేట: 93 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల తరపున ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ టార్చ్‌లైట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వర్ధన్నపేట నియోజకవర్గ డీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి రొడ్డ మురళీ కృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్‌పీ) రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల తరపున అగ్రకులాల పార్టీలకు అభిముఖంగా ఎన్నికల యుద్ధంలో నిలబడిందన్నారు. సమావేశంలో నాయకులు కట్కూరి సునీల్, దామెర శ్రావణ్, పూర్ణచందర్, నగేష్, వెంకటస్వామి, అరుణ్, హరీష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



వర్ధన్నపేట: వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఈ నెల 23న మంద కృష్ణ మాదిగ రథయాత్ర వర్ధన్నపేటకు చేరుకోనుందన్నారు. బుధవారం పట్టణంలో అత్యవసర సమా వేశం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాసాని గోపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ అంతిమ దశకు చేరుకున్న వర్గీకరణ పోరులో మాదిగ, ఉపకులాలను చైతన్యం చేయడంలో భాగంగా ఈ నెల 23న వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో కృష్ణమాదిగ రథయాత్ర చేరుకోనుందన్నారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ మంద రాజు, బిర్రు మహేందర్, జన్ను మధుకర్, ఇస్సంపెల్లి రాజు, తాళ్ల రమేష్, పూర్ణయ్య, గోపాల్, కుమార్, సుధాకర్, రమేష్, కుమార్, విజయ్, రాజు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

పేకాట స్థావరంపై పోలీసుల దాడి



ఖానాపురం: పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. మండలంలోని బుధరావుపేటలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దుగ్గొండి సీఐ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో దాడులు చేపట్టారు. గ్రామానికి చెందిన జక్కి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్యాల మధుకర్, లింగిడి వెంకన్న, పసునూరి రమేష్, పసునూరి తరుణ్, పసునూరి భరత్, జావెద్(పాన్‌షాప్), ఓర్సు అనిల్‌లు పేకాట ఆడుతుండటంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారిని చూసి పేకాట ఆడుతున్న వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. కార్డులతో పాటు రూ.25,300 నగదును స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. వారి వెంట ఎస్సై మాధవ్, సిబ్బంది పాల్గొన్నారు.

స్తంభంపై నుంచి పడిన కాంట్రాక్ట్ కార్మికుడు – తీవ్ర గాయాలు, ఆస్పత్రికి తరలింపు

చెన్నారావుపేట: లైన్‌మెన్ నిర్లక్ష్యంతో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుడు స్తంభంపై నుంచి కిందపడటంతో తీవ్రగాయాలైన ఘటన మండలంలోని లింగగిరి శివారులో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. నెక్కొండ మండలం చంద్రుగొండ శివారు మూడు తండాకు చెందిన భూక్య వీరన్న లింగగిరి శివారులోని 11 కేవీ విద్యుత్ వైర్లు సరిచేయడానికి కరెంట్ స్తంభం ఎక్కాడు. ఈ క్రమంలో లైన్‌మెన్ వెంకటేశ్వర్లు, జేఎల్ఎం సురేష్ నిర్లక్ష్యంతో కరెంట్ షాక్‌కు గురై కిందపడడంతో తీవ్రగాయాలయ్యాయి. చికిత్స కోసం హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని బాధితుడి తల్లిదండ్రులు అమ్మ, సరోజ, భార్య పుష్పలు తెలిపారు. ఈ విషయంపై ఏఈ జోగానంద్‌ను వివరణ కోరగా జరిగిన విషయం వాస్తవమే. వీరన్న చికిత్స పొందుతున్నాడు. ఎలాంటి ప్రమాదం లేదు. విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రెండు బైక్‌లు ఢీ.. ఇద్దరికి గాయాలు

వర్ధన్నపేట: ఎదురెదురుగా అతి వేగంగా వస్తూ రెండు బైక్‌లు ఢీ కొట్టిన సంఘటన బుధవారం పట్టణ పరిధిలోని ఏబీఎస్ ఫంక్షన్ హాల్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. రాయపర్తి మండలానికి చెందిన చందు రాజు వరంగల్ వైపు వెళుతుండగా నాంచారిమడూరుకు చెందిన రాపోలు నవీన్ తొర్రూరు వైపు వెళ్తుండగా వర్ధన్నపేట ఏబీఎస్ ఫంక్షన్ హాల్ ఎదురుగా వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై రెండు బైక్‌లు ఢీ కొనడంతో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

టర్పెంటాయిల్ తాగిన చిన్నారి

వర్ధన్నపేట: ఇంట్లో ఉన్న టర్పెంటాయిల్ చిన్నారి తాగడంతో తల్లిదండ్రులు చూసి బుధవారం హుటాహుటిన వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎంకు పంపించారు. పర్వతగిరి మండలం రోళ్లకల్‌కు చెందిన కొర్ర రాజ్‌కుమార్ రెండేళ్ల కూతురు మాన్విక థమ్స్‌ప్ బాటిల్లో ఉన్న టర్పెంటాయిల్‌ను తాగడంతో తల్లిదండ్రులు గమనించి వర్ధన్నపేట ఆస్పత్రికి తరలించారు. పాపకు వైద్యులు ప్రాథమిక చికిత్స అందించిన మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించినట్లు వైద్యులు తెలిపారు.

ఘనంగా చండీ హోమం



హోమంలో పాల్గొన్న వేదపండితులు, భక్తులు

నెక్కొండ: స్థానిక శ్రీరామలింగేశ్వరాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులకు దుర్గామాత శ్రీమహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు బీవీఎస్ శాస్త్రీ, శ్రవణ్ శాస్త్రీల పర్యవేక్షణలో వరంగల్ భద్రకాళీ దేవస్థాన వేద పండితులు పరిత్రన్ శర్మ, చతుర్వేదుల అచ్యుత శర్మల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన చండీహోమ క్రతువు నిర్వహించారు. అమ్మవారి ఉపాసకులు దేవి సప్తశతి పారాయణం అనంతరం పంచసూక్తములతో సర్వతోభద్ర, రుద్ర సహిత చండీ హోమం చేశారు. కార్యక్రమంలో వేద పండితులు విశ్వనాథ శర్మ, గోపాలకృష్ణమూర్తి శర్మ, భానుప్రకాశ్ శర్మ, సురేష్‌శర్మ, వరప్రసాద్ సహజయోధన్ శాస్త్రీ, డింగరి పవన్‌కుమార్, విగ్రహ దాత దోర్నాల ధర్మారెడ్డి -వెంకటరమణ దపంతులు, ఆలయ సేవా సమితి బాధ్యులు అనంతుల మురళీధర్, ఎంపీటీసీ ఈదునూరి కరిష్మా, గన్ను సత్యనారాయణ, గడ్డం సూరయ్య, నంగునూరి శివయ్య, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యం



నల్లబెల్లి : బీఆర్ఎస్‌లో చేరిన వారితో పెద్ది

నల్లబెల్లి: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని బోల్లోపల్లి, అర్షనపల్లి, శనిగరం గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పొలుదాసరి రవీందర్, జక్కి ప్రభాకర్, జనగాం నాగేశ్వర్ రావు, మాదాసి రాజులతో పాటు 30 కుటుంబాలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో బుధవారం చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్ రావు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ సృజన, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు శ్రీలత, యూత్ మండల అధ్యక్షుడు రాజేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాము, పాల్గొన్నారు.

చెన్నారావుపేట: మండలంలోని అక్కల్‌చెడలో బుధవారం రాత్రి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, కన్వీనర్, క్లస్టర్ బాధ్యులు తిరుపతి, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ రఫీ, కృష్ణచైతన్య, బద్దునాయక్, పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని దబ్బీర్‌పేటకు చెందిన మాజీ ఎంపీటీసీ, బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు గాదం చిన్న రాజాలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో బుధవారం చేరారు.

వర్ధన్నపేట: బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. బుధవారం హన్మకొండలోని ఆయన స్వగృహంలో కట్ర్యాలకు చెందిన పలువురు సర్పంచ్ సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో అరూరి సమక్షంలో పార్టీలో చేరారు.

‘చల్లా’ను భారీ మెజారిటీతో గెలిపించాలి



దుగ్గొండి : మాట్లాడుతున్న రాజుకుమార్

సంగెం: పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మూడో సారి భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని మొండ్రాయి, నల్లబెల్లి, నార్లవాయి గ్రామాల్లోని పార్టీ కార్యకర్తల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలుస్తుందన్నారు. సమావేశాల్లో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యులు బొల్లేటి వీరాచారి, సమ్మయ్య, సంపత్, రాజు, మున్వార్ అలీ, కిశోర్‌యాదవ్ పాల్గొన్నారు.

గీసుకొండ : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల నాయకులు జూలూరి లెనిన్‌గౌడ్ అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని అనంతారంలో జరిగిన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. గ్రామంలోని కాకతీయ యువజన యూత్ క్లబ్ సభ్యులు చల్లా గెలుపునకు కృషి చేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ చిన్నా, సుదర్శన్, మొగిలి, ఎండీ గఫూర్, సృజన్, దిలీప్, శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు ఎండీ అజిత్ పాషా, ఉపాధ్యక్షులు సందీప్, ప్రధాన కార్యదర్శి తరుణ్, పాల్గొన్నారు.

పెద్ది గెలుపు కోసం పనిచేయాలి

చెన్నారావుపేట: కార్యకర్తలు పెద్ది గెలుపు కోసం పనిచేయాలని ఆర్‌బీఎస్ మండల కన్వీనర్, ఎన్నికల ఇన్‌చార్జ్ బుర్రి తిరుపతి అన్నారు. బుధవారం మండలంలోని కోనాపురంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో సర్పంచ్ వెల్దె సుజాత, సారంగం, ఎంపీటీసీ గుండాల మహేందర్, రాజేందర్, బాబురావు, రవి, బసువయ్య, అనుముల రవి, నర్సయ్య, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి విజన్ ఉన్న నాయకుడు పెద్ది

దుగ్గొండి: నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో గొప్ప విజన్ ఉన్న నాయకుడు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అని బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ కోఆర్డినేటర్ శానబోయిన రాజుకుమార్ అన్నారు. మండలంలోని పొనకల్‌లో బుధవారం యూత్ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాలకు గోదావరి జలాలు, మెడికల్ కాలేజీ, జిల్లా ఆసుపత్రి, టీ డయాగ్నసిస్ తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే పెద్దికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మగాని ఊర్మిళ-వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బండి జగన్, యూత్ అధ్యక్షుడు రెడ్డబోయిన రాజుకుమార్, భార్గవ్, అన్వేష్, శ్రావణ్, పాల్గొన్నారు.

పేర్లు మార్చి పరిపాలన చేసిన బీఆర్ఎస్



గీసుకొండ: ప్రచారం చేస్తున్న విజయచందర్‌రెడ్డి

చెన్నారావుపేట: కేంద్ర ప్రభుత్వ పథకాలకు పేర్లు మార్చి బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన చేసిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి మదన్‌మోహన్ రావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ పరిపాలన ఉందని, రాష్ట్రంలో కూడా బీజేపీ పరిపాలన ఉంటే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. నర్సంపేటలో కేంద్రీయ విద్యాలయం, ఐటీఐ, రింగ్‌రోడ్డు, విద్యా, వైద్యానికి పెద్దపీట వేయడమే కాకుండా మండలంలోని ఆసుపత్రులను 50 పడకలకు, జూనియర్, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలోనే నర్సంపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. పార్టీకోసం పనిచేసే వ్యక్తులకు ఎవరికి టికెట్ ఇచ్చిన గెలిపిస్తామని చెప్పారు. సమావేశంలో సీనియర్ నాయకులు గద్దం ఆంజనేయులు, కూనమల్ల పృధ్వీరాజ్, బుర్రి ఉమాశంకర్, వనపర్తి మల్లయ్య, కుంభం కోమాల్‌రెడ్డి, నూకల కృష్ణ, అమృనాయక్, పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

గీసుకొండ : మండలంలోని సూర్యతండా, రతిరామ్ తండా, దుద్యా తండాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్, మరిపూడి శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ రసుధ రెడ్డి, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ పేమెంట్స్‌తో పారదర్శకత



సంగెం : డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పిస్తున్న జేఏఓ శ్రీరామ్‌నాయక్



పర్వతగిరి: వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సంగెం: విద్యుత్ బిల్లులు డిజిటల్ రూపంలో చెల్లించడంతో పారదర్శకత ఉంటుందని జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ అజ్మీరా శ్రీరామ్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మాపూర్, కొత్తగూడెం గ్రామాల్లో విద్యుత్ వినియోగదారులకు డిజిటల్ పేమెంట్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్స్ వల్ల ఒకరి బిల్లులు మరొకరి పేరుపై పడుతాయనే భయం లేదన్నారు. ఉన్నచోటి నుంచే బిల్లులు చెల్లించడం వల్ల సమయం వృథా కాదన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏఈ మధుసూదన్, జూనియర్ లైన్‌మెన్ రాజ్‌కుమార్, అన్‌మ్యాన్డ్ వర్కర్ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు

పర్వతగిరి: విద్యుత్ వినియోగదారులు ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లించాలని ఏడీఈ చంద్రమౌళి సూచించారు. మండలంలోని పర్వతగిరి, అన్నారం గ్రామాల్లో బుధవారం విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు ఆన్‌లైన్, ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా బిల్లులు చెల్లించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

చెన్నారావుపేట: అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ నిలబెట్టుకోవాలని నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ దళితరత్న వడ్డూరి కుమారస్వామి అన్నారు. నవంబర్ 5న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ హాలో మాదిగ చలో ఇందిరా పార్క్‌కు సంబంధించిన కరపత్రాలను బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో మాదిగలు ముందు వరుసలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకులపెల్లి ఉప్పలయ్య, మండల మహిళా అధ్యక్షురాలు మాదాసీ శ్రీలత, ఉపాధ్యక్షురాలు రజిత, చిలువేరు యాకూబ్, అల్వాల ప్రశాంత్, కేసీ, నర్సయ్య, పోశాలు పాల్గొన్నారు.